ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 10.09.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సిపి రాదాకృష్ణణన్ చెప్పారు.
2. కేంద్ర సిబ్బంది ప్రజా ఫిర్యాదులు పింఛన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అధ్యక్షతన 14వ పెన్షన్ అదాలత్ ఈరోజు న్యూఢిల్లీలో జరుగుతుంది.
3. అమెరికా, భారత మధ్య వాణిజ్య అడ్డంకులను పరిష్కరించడానికి చర్చలు కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు.
4. ఆసియా కప్ క్రికెట్ లో భాగంగా ఈరోజు భారత్, యుఏఈ జట్టుతో తలపడుతుంది.

----------------------

**PM – US RADHAKRISHNAN**

రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవి ఉపరాష్ట్రపదవికి ఎన్నిక కావడం జాతీయవాద భావజాలానికి దక్కిన విజయంగా సి పి రాధాకృష్ణన్ అభివర్ణించారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. నిన్న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఆయన 152 ఓట్ల తేడాతో విజయం సాధించారు. రాధాకృష్ణన్ 452 ఓట్లు సాధించగా, ఆయన ప్రత్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి 300 ఓట్లు సాధించారు.

ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన రాధాకృష్ణన్ మాట్లాడుతూ... ఈ ఎన్నిక సైద్ధాంతిక పోరాటంపై జరుగుతున్న ఎన్నిక అని ప్రతిపక్ష కూటమి చెప్పిందని, జాతీయవాద భావజాలం విజయం సాధించిందని అన్నారు. ఇది ప్రతి భారతీయుడి విజయం అని, 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలంటే అందరూ కలిసి పనిచేయాలని రాధాకృష్ణన్ అన్నారు.

## S/B - CP RADHAKRISHNAN

**NSD**

--------------------

## PM MODI – NEPAL

నేపాల్ లో రాజకీయ పరిణామాలపై భద్రత వ్యవహారాల క్యాబినెట్ కమిటీ నిన్న ఒక సమావేశం నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. అనంతరం సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ప్రధానమంత్రి నేపాల్ లో హింసకాండ ఎంతగానో ఆవేదన కలిగించిందని చెప్పారు. నేపాల్ హింసకాండలో యువజనులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన ఆ దేశంలో సుస్థిరత్వం, శాంతి, సౌభాగ్యాలు కొనసాగడం అతి ముఖ్యమని అన్నారు. నేపాల్ ప్రజలు శాంతికి మద్దతు ఇవ్వాలని కూడా ఆయన పిలుపునిచ్చారు.

**NSD**

--------------------

## NEPAL-ADVISORY

నేపాల్ లోని ఆందోళన పరిస్థితి సర్దుకునే వరకు ఆ దేశానికి ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని భారత ప్రభుత్వం దేశ పౌరులకు సూచించింది. నేపాల్‌లో ప్రస్తుతం ఉన్న భారతీయ పౌరులు తమ ఇళ్లల్లోనే ఉండాలని, వీధుల్లోకి వెళ్లరాదని ప్రభుత్వం హెచ్చరించింది. నేపాల్ అధికారులతో పాటు ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం ఇచ్చే భద్రతా సలహాలను పాటించాలని కూడా సూచించింది. ఏదైనా సహాయం అవసరమైతే, ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం హెల్ప్ లైన్ నంబర్లు +977 - 980 860 2881, +977 - 981 032 6134లను సంప్రదించి సహాయం పొందాలని ప్రభుత్వం సూచించింది.

**NSD**

--------------------

## NEPAL - FLIGHT CANCELLATION

నేపాల్ రాజధానిలోని విమానాశ్రయాన్ని నిన్న ప్రభుత్వ వ్యతిరేక నిరసనల మధ్య తాత్కాలికంగా మూసివేయడంతో మన దేశం నుంచి ఖాట్మండుకు వెళ్లే విమానాలను ఎయిర్ ఇండియా, ఇండిగో తదితర సంస్థలు నిలిపివేశాయి. నేపాల్ ఎయిర్‌లైన్స్ కూడా నిన్న ఢిల్లీ నుండి ఖాట్మండుకు వెళ్లే విమానాలను రద్దు చేసింది. ఎయిర్ ఇండియా, స్పైస్‌జెట్ కూడా ఈరోజు ఖాట్మండుకు తిరిగి వెళ్లే విమానాలను రద్దు చేశాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఖాట్మండు విమానాశ్రయాన్ని మూసివేసిన దృష్ట్యా, ఈ మధ్యాహ్నం 12 గంటల వరకు ఖాట్మండుకు వెళ్లే, అలాగే తిరిగి వచ్చే తమ అన్ని విమానాలను రద్దు చేసినట్లు ఇండిగో తెలిపింది.

**NSD**

**-------------------**

**PM - US**

భారత్, అమెరికాలు సన్నిహిత మిత్రులని సహజ భాగస్వాములని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు దేశాల మధ్య వాణిజ్య చర్చలు భారత్-అమెరికా భాగస్వామ్యం అపరిమిత సామర్థ్యాన్ని పెంచేందుకు మార్గం సుగమం చేస్తాయని తాను విశ్వసిస్తున్నానని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పునరుద్ఘాటించారు. ఈ చర్చలను వీలైనంత త్వరగా ముగించడానికి రెండు వైపులా ఉన్న బృందాలు కృషి చేస్తున్నాయని అన్నారు. త్వరలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడాలని తాను ఎదురుచూస్తున్నానని మోదీ తెలిపారు. రెండు దేశాల ప్రజలకు ప్రకాశవంతమైన, మరింత సంపన్నమైన భవిష్యత్తును కల్పించడానికి అధ్యక్షుడు ట్రంప్‌తో కలిసి పనిచేయాలని భావిస్తున్నట్లు ప్రధాన మంత్రి తెలిపారు.

**NSD**

**-------------------**

**JITENDRA SINGH - PENSION ADALAT**

14వ పెన్షన్ అదాలత్ ఈరోజు న్యూఢిల్లీలో జరుగుతుంది. సిబ్బంది ప్రజా ఫిర్యాదులు పింఛన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ అదాలత్ కు అధ్యక్షత వహిస్తారు. 21 డిపార్ట్

మెంట్లు మంత్రిత్వ శాఖలకు చెందిన కుటుంబ పింఛను వ్యవహారాల్లో 894 ఫిర్యాదులను పరిష్కరించనున్నట్లు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. పింఛన్లకు సంబంధించిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు కుటుంబం పింఛను ధరల ఆర్థిక భద్రతను గౌరవాన్ని కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

--------------------

**TRUMP –INDIA**

అమెరికా, భారత మధ్య వాణిజ్య అడ్డంకులను పరిష్కరించడానికి చర్చలు కొనసాగిస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో పెట్టిన ఒక పోస్ట్ లో, రాబోయే వారాల్లో నా స్నేహితుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదితో మాట్లాడటానికి ఎదురుచూస్తున్నానని ట్రంప్ అన్నారు. ఈ చర్చల ద్వారా మన రెండు గొప్ప దేశాలకు విజయవంతమైన ముగింపుకు రావడంలో ఎటువంటి ఇబ్బంది ఉండదని అధ్యక్షుడు ట్రంప్ ఆశావాదం వ్యక్తం చేశారు.

**NSD**

--------------------

**PRADHAN-UAE VISIT**

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈరోజు నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో రెండు రోజుల పాటు పర్యటిస్తారు. తన పర్యటనలో మొదటి రోజున అబూదాబీ విద్యా విజ్ఞాన శాఖ విభాగం అధ్యక్షురాలు సారా ముసలంను కలుసుకుంటారు. ఐఐటి ఢిల్లీ క్యాంపస్ ను సందర్శించి అక్కడ అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ మొదటి విదేశీ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. పిహెచ్ డీ, బిటెక్ కోర్సులను కూడా ప్రారంభించి ఆయన విద్యార్థులు, అధ్యాపకులతో ముచ్చటిస్తారు. అబూ దాబిలో స్వామి నారాయణ్ హిందూ ఆలయాన్ని సందర్శిస్తారు. దుబాయ్ సింబయోసిస్ విశ్వవిద్యాలయం క్యాంపస్ తొలి వార్షికోత్సవంలో పాల్గొంటారు. రెండో రోజు మంత్రి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అహ్మదాబాద్ దుబాయ్ క్యాంపస్ ను

ప్రారంభిస్తారు. అనంతరం uae లో భారత ఉన్నత విద్యా సంస్థలతో ఆయన ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తారు.

**NSD**

--------------------

## ISRO - RECORDS

అంతరిక్ష పరిశోధనలో భారతదేశం తొమ్మిది ప్రధాన ప్రపంచ రికార్డులను సాధించిందని, రాబోయే సంవత్సరాల్లో మరో 8 నుండి 10 రికార్డులను నమోదు చేయబోతోందని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, చంద్రయాన్ మిషన్ల నుండి అంగారక ఆర్బిటర్ మిషన్ వరకు భారత్ సాధించిన విజయాలను, క్రయోజెనిక్ టెక్నాలజీలో పురోగతిని ఆయన వివరించారు. 2014లో మార్స్ ఆర్బిటర్ మిషన్ ద్వారా భారత్ తన తొలి ప్రయత్నంలోనే అంగారక గ్రహాన్ని చేరుకున్న మొదటి దేశంగా నిలిచిందని ఆయన అన్నారు. 2017లో, PSLV-C37 ఒకే మిషన్‌లో 104 ఉపగ్రహాలను ప్రయోగించడం ద్వారా చరిత్ర సృష్టించిందన్నారు.

**NSD**

--------------------

## WORLD SUICIDE PREVENTION DAY

ఈ రోజు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినాన్ని జరుపుకుంటున్నారు. పుదుచ్చేరిలో జిల్లా కలెక్టర్ కులోతుంగన్, ఆరోగ్య డైరెక్టర్ డాక్టర్ సేవ్వెల్, జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమ అధికారి బాలన్ కలెక్టరేట్ నుండి మొదలైన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. వివిధ నర్సింగ్ కళాశాలల నుండి 300 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు ఆత్మహత్యల నివారణపై ప్లకార్డులు పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 7.2 లక్షలకు పైగా ప్రజలు ఆత్మహత్యలు చేసుకుని మరణిస్తున్నారని అంచనా. మన దేశంలో 2017 - 2022 మధ్య ఆత్మహత్యలు పెరిగాయిని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటా తెలిపింది. 26.3 శాతం ఆత్మహత్యలతో పుదుచ్చేరి దేశంలో మూడవ స్థానంలో ఉంది.

**NSD**

--------------------

**CRICKET - ASIA CUP**

ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా భారత జట్టు ఈరోజు దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే గ్రూప్ ఏ మ్యాచ్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తో ఆడుతుంది. భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. కాగా నిన్న జరిగిన మ్యాచ్ లో ఆఫ్ఘనిస్తాన్, హాంగ్ కాంగ్పై 94 పరుగుల తేడాతో గెలుపొందింది. ముందు బ్యాటింగ్ చేసిన ఆఫ్కానిస్తాన్ 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. బదులుగా హాంకాంగ్ 9 వికట్ల నష్టానికి కేవలం 94 పరుగులు మాత్రమే చేయగలిగింది.

**NSD**

--------------------

Prime Minister Narendra Modi today said that India and the US are close friends and natural partners. In a social media post, Prime Minister Modi reaffirmed that he is confident that the trade negotiations between the two nations will pave the way for unlocking the limitless potential of the India-US partnership. He further said that the teams at both sides are working to conclude these discussions at the earliest. Mr Modi added that he is looking forward on speaking with US President Donald Trump soon. The Prime Minister expressed hope towards working together with President Trump to secure a brighter, more prosperous future for both the people of both nations.

**<><><>**

US President Donald Trump said that United States and India will continue negotiations to address trade barriers between the two countries. In a post on his social media platform, Truth Social, Trump said he is looking forward to speaking with my very good friend, Prime Minister Modi, in the upcoming weeks. President Trump expressed optimism that there will be no difficulty in coming to a successful conclusion for both of our Great Countries.

**<><><>**

Vice President-elect C P Radhakrishnan has described his election to the second-highest Constitutional post as a victory of the nationalistic ideology and vowed to work towards making India a developed nation by 2047. He won the vice presidential election by a margin of 152 votes yesterday. Mr Radhakrishnan bagged 452 votes, while his opponent B Sudershan Reddy got 300 votes.

In his first public remarks after the victory, the Vice President-elect Mr Radhakrishnan said, the opposition alliance had said that this election was an ideological fight, but from the voting pattern, we understand that the nationalistic ideology has emerged victorious.

**[S/B - CP RADHAKRISHNAN - 19 SECS]**

Mr Radhakrishnan said, it is a victory for every Indian and everyone has to work together if we have to make India a developed nation by 2047.

**<><><>**

Prime Minister Modi presided over a meeting of the Cabinet Committee on Security to discuss the developments in Nepal. In a social media post, the Prime Minister said, violence in Nepal is heart-rending. Expressing his anguish on the loss of lives of the young in Nepal, Prime Minister Modi stressed that the stability, peace and prosperity of Nepal are of utmost importance. Mr. Modi also appealed to the citizens of Nepal to support peace.

**<><><>**

Israeli military has confirmed carrying out an assassination attempt targeting top Hamas leaders in Qatar's capital, Doha, where multiple explosions were reported yesterday. Both the Israel Defense Forces (IDF) and Israel's internal security agency, Shin Bet acknowledged responsibility for the operation, marking the first known Israeli military action on Qatari soil.

According to a statement from Hamas, the Israeli strike killed five of its members, but failed to assassinate its negotiating delegation currently based in Doha.

**<><><>**

Afghanistan handed a massive 94 run defeat to Hong Kong in the opening match of the Asia Cup at Abu Dhabi in UAE last night.

Opting to bat first, Afghanistan posted 188 for 6 in their allotted 20 overs.

Today, team India is set to begin its campaign against hosts UAE at the Dubai International Cricket Stadium.

**SHUKLA MP-I 10.09.2025**

**NEPAL - FLIGHT CANCELLATION**

Air India and IndiGo are among the airlines that cancelled their flights connecting Kathmandu yesterday as the airport in Nepal's capital has been temporarily closed amid massive anti-government protests. Nepal Airlines also cancelled its flight from Delhi to Kathmandu yesterday. Air India and SpiceJet have also cancelled their flights to and from Kathmandu for today.

IndiGo said that in light of the current situation and the closure of Kathmandu airport, all flights to and from Kathmandu stand cancelled until 1200 hours on September 10. A source said one of the flights of Air India returned to the national capital yesterday as smoke was noticed at the Kathmandu airport during final approach of the aircraft. Another Kathmandu-bound Air India flight that took off from Delhi was diverted to Lucknow and later returned to the national capital. Air India operates six flights a day between Delhi and Kathmandu, while IndiGo operates one flight daily on the route.

**Agencies/Net/0718**

**SHUKLA MP-I**
**10.09.2025**

**NEPAL-ADVISORY**

Government has advised Indian citizens to defer travel in Nepal until the situation stabilises. In an advisory, the government has advised Indian citizens presently in Nepal to shelter in their current places of residence, avoid going out onto the streets and exercise all due caution. It also advised to follow local safety advisories from Nepal authorities as well as the Embassy of India in Kathmandu. In case of any assistance required, the government has also issued helpline numbers +977 - 980 860 2881 and +977 - 981 032 6134 of the Embassy of India in Kathmandu.

**CB/AMAN/0654**

**SB :: MADHVI DP-I 10.09.2025**

**WORLD SUICIDE PREVENTION DAY**

World Suicide Prevention Day is being observed today in Puducherry. District Collector Kulothungan, Director of Health Dr. Sevvel, and National Mental Health Programme Officer Balan flagged off a rally from the Collectorate. More than 300 students and faculty members from various nursing colleges participated, carrying placards on suicide prevention.

It is estimated that globally, over 7.2 lakh people die by suicide every year. According to National Crime Records Bureau data, India has witnessed a rise in suicides between 2017 and 2022. Puducherry ranks third in the country with a suicide rate of 26.3 per cent. Speaking to Akashvani, Mental Health Programme Officer Balan said that the suicide rate in Puducherry has declined over the past three years due to continuous awareness efforts by the Health department.

Every year, September 10th is observed as World Suicide Prevention Day all over the world by the World Health Organisation and the International Association of Suicide Prevention under the triennial theme 'Changing The Narrative On Suicide'.

**BIBIN S NATH/ PUDUCHERRY/ MAIL/ 1130 HRS**

**SHUKLA MP-I 10.09.2025**

**ISRO - RECORDS**

ISRO Chairman V. Narayanan has said that India has secured nine major world records in space exploration and is on track to add 8 to 10 more in the coming years. Addressing an event in New Delhi, Mr Narayanan highlighted India's achievements from Chandrayaan missions to Mars Orbiter Mission and advancements in cryogenic technology. He said, Mars Orbiter Mission in 2014 made India the first nation to reach Mars on its maiden attempt. In 2017, the PSLV-C37 created history by launching 104 satellites in a single mission. Mr Narayanan said, Chandrayaan-2 in 2019 placed the world's best orbiter camera around the Moon, while Chandrayaan-3, in 2023, made India the first country to land a spacecraft near the lunar South Pole. He said, between 2014 and 2017, India achieved three global records in cryogenic stage development, including the fastest maiden flight of LVM3 with a cryogenic stage in 28 months,

compared with timelines ranging from 37 to 108 months in other nations.

Mr Narayanan said, ISRO's cost-sensitive approach has been crucial in reducing launch expenses. The ISRO chief also noted that India has launched more than 4,000 rockets and 133 satellites so far, contributing to national security, economic growth, and the rise of space entrepreneurship.

Looking ahead, Mr Narayanan said, ISRO plans to achieve 8-10 additional world records in space technology. He added that by 2040, India aims to land a human on the Moon, marking another milestone in the country's journey toward becoming a developed nation.

**IANS/0644**